ఈ-పేపర్ తెలుగు డైలీ 6AM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

మంగళవారం, జులై 28, 2026

# ఇందిరమ్మ టవర్ల టెండర్లు స్టార్ట్..

## పక్కా ప్లాన్‌తో సర్కార్ స్పీడు!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జులై 27:** హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధి ఇందిరమ్మ టవర్లు కట్టేందుకు సర్కార్ గట్టిగానే స్పీడు పెంచింది. 16 నియోజకవర్గాల్లో ఈ ఎల్ఐజీ టవర్ల కోసం హౌసింగ్ బోర్డు టెండర్లు పిలిచారు. ఈ నెల 29 నుంచి ఆగస్టు 19 మధ్యాహ్నం 3 గంటల వరకు టెండర్లు స్వీకరిస్తారంట. 16 చోట్ల కట్టే టవర్లను 10 ప్యాకేజీలుగా విభజించిండ్రు. ఒక్కో టవర్‌ను స్టిల్ట్ ం 10 అంతస్తులు గా, ఫ్లాట్‌కు 528.58 స్క్వేర్ ఫీట్ల చొప్పున లేటెస్ట్ టెక్నాలజీతో కడతారు. లిఫ్టులు, ఫైర్ సేఫ్టీ, అన్నీ మౌలిక వసతులతో పాటు రెండేళ్ల డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ కూడా ఉంటుంది. పనులు వేగంగా, క్వాలిటీగా అయ్యేటందుకు పద్ధతి ఫస్ట్ టైమ్ ఈపీసీ తెస్తున్నారు. ఈ



టెండర్ల వల్ల హైదరాబాద్‌కే 3,500 ఫ్లాట్లు, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలకు చెరో 1,920 ఫ్లాట్లు రాబోతున్నాయి!



తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం.. ప్రతి ఇంటికి 'కుటుంబ రిజిస్టర్' సర్టిఫికెట్ 2



నిరసన జరుగుతోందని లాఠీచార్జ్ చేయడం సరికాదు.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు 2




యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై చర్చకు టైమ్ ఫిక్స్.. లోక్‌సభ నేటికి వాయిదా 2



చిన్నోడు ప్యాంట్లనే మూత్రం పోసిండని.. వేడి కత్తితో ప్రైవేటు పార్టుపై వాతలు.. రాక్షస టీచర్ నిర్వాకం! 3

# ఏం కొనాలె... ఏం తినాలె..!

- వంటింట్లో 'ధరల' పటాకులు.. గరీబ్ కా బడ్జెట్ 'ఖల్లాస్'!
- ఆస్మాన్ తక్ పొంచే సబ్జీ సౌదా ..
- అరిటి పండ్లు డజన్ రూ.90 అంట
- అల్లం, ఎల్లిగడ్డ రేట్లు జబర్దస్త్ షాక్
- నోట్లకు రెక్కలొచ్చె.. జేబులల్ల చిల్లు పడె!
- అరే భాయ్.. మార్కెట్‌కు పోతే మైండ్ బ్లాకే..!




**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 27:** హైదరాబాద్ సిటీల పొద్దున లేస్తే చాయ్ తాగుదామన్నా, మధ్యాహ్నం కూర వండుదామన్నా జనాలు పరేషాన్ అయిపోతున్నారు. 'ఏం కొనాలె.. ఏం తినాలె బాబోయ్' అని అమ్మలక్కలు రోజువారీ కూలీలు డిసైడ్ కా లేక నెత్తి నోరు మొత్తుకుంటున్నారు. మార్కెట్‌కు సంచి పట్టుకెళ్తే ఐదొందలు పెట్టినా సంచి సరుకులు కూడా రావడం లేదు. కిరాణా దుకుణం కాడ, కూరగాయల మండిల రేట్లు వింటే గుండె ఆగమైనంది పనైతుంది!

### సుక్కలను తాకిన సరుకులు.. జర దేఖో రేట్ల రచ్చ!

పొద్దున లేస్తే వంటింట్లో వాడే మసాలా దినుసుల నుంచి కూరగాయలు దాకా అన్నీ ఆకాశాన్నంటాయి. ఎల్లిగడ్డ రేపో మాపో కిలో రూ. 300 మార్కు దాటేస్తానంటూ 'రారాజు' లెక్క బిల్డప్ ఇస్తోంది.. ఇగ అల్లం కూడా ఆగడం లేదు నిన్న మొన్నటి వరకు కిలో రూ. 75 ఉంటే.. ఇప్పుడు మస్తుగా పెరిగి నఖ్రాలు చేస్తోంది. పసుపు, కారం పొడి కొందామన్నా కంట్లో నీళ్లొస్తున్నాయి. డజన్ అరిటి పండ్లు రూ. 90 అంటుంటే, ఉల్లిగడ్డ రూ. 40 తగ్గనంటోంది..వంట నూనె డబ్బా రేటు మళ్లీ దిగిరానని భీష్మించుకొని కూర్చుంది.

### పప్పు-కూరలు గాయబ్.. బడ్జెట్ బిస్కట్!

మధ్యతరగతి, దిగువ తరగతి కుటుంబాల నెలవారీ కిరాణా బడ్జెట్ తారుమారై ఐసీయూలోకి పోయింది. "కూరలల్ల మసాలా దట్టించి మస్త్ వండుదామంటే మసాలా రేట్ చూసి భయమైతుంది భాయ్" అని హైదరాబాదీలు నెత్తిపట్టుకుంటున్నరు. చిరు ఉద్యోగులు, రోజువారీ కూలీలు సంపాదించే జీతం మొత్తం ఈ కిరాణా బిల్లులకే సరిపోతుంటే, పిల్లల చదువులు, ఇంటి అద్దెలు ఎట్లా కట్టాలని పరేషాన్ అయితున్నరు.

### వ్యాపారులు ఏమంటున్నారంటే.. 'సప్లై నై హై భాయ్!'

ఈ రేట్ల మంటకు అసలు కారణం ఏంటని వ్యాపారులను అడిగితే.. వానలు సరిగ్గా పడక పంట దిగుబడి తగ్గిపోవడమేనని అంటున్నరు. డిమాండ్ ఎక్కువగా ఉంది, కానీ మార్కెట్‌కు సరుకు రావట్లేదు. దానికి తోడు లారీ రవాణా ఖర్చులు పెరగడం, డీజిల్ రేట్లు రావడంతో పక్క రాష్ట్రాల సరుకులు తేవడం భారంగా మారిందని, అందుకే రేట్లు ఇట్లా చుక్కలు చూపిస్తున్నాయని అంటున్నారు.

### సర్కార్ .. జరా దేఖో!

అబి 'నై చల్తా' అంటూ సామాన్యులు ఇప్పుడు రోడ్డెక్కే పరిస్థితి వచ్చింది. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకొని, బ్లాక్ మార్కెటింగ్ కాకుండా చూసి, మార్కెట్లో సరుకుల సరఫరా పెంచాలని కోరుకుంటున్నారు. ధరలను నియంత్రించి తమ జేబులకు బొక్కను పూడ్చాలని పబ్లిక్ సర్కార్‌ను డిమాండ్ చేస్తోంది!

# గాంధీ భవన్ల గడబిడ..

## పదవుల పంపకానికి రేవంత్ భాయ్ 'మాస్' దిమాగ్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జులై 27:** ఏం కథ అంటే... మన తెలంగాణల కార్పొరేషన్లు, ఫెడరేషన్ల చైర్మన్ పదవి లొల్లి మళ్లీ స్టార్ట్ అయింది భాయ్.. ప్రభుత్వం స్టార్టింగ్ల జరగడానికి సీట్లు ఇచ్చిండ్రు. చూస్తుండగానే రెండేళ్ల టైం ఖతమైపోయింది. ఆ పాత ఖాళీలు, ఈ కొత్తగా ఖాళీ అయిన ముచ్చట్లు కలిపి ఒక 50 కి పైగా నామినేటెడ్ సీట్లు ఖాళీగా పడి ఉన్నాయి. దీంతొటి టీపీసీసీ పెద్దలు సీట్లు ఎవరికియ్యాలని గట్టి కసరత్తే నడిపిస్తుంటారు. ఇక చూస్తే మన తాజా మాజీ చైర్మన్ల రచ్చ..ఎట్లయినా సరే, సీటు బిస్కిట్ కాకుండా ఇంకోసారి రెన్యూవల్ కావాలె అని గట్టి పట్టుపట్టిండ్రు. దానికోసం పార్టీల ఉన్న బడే భాయ్‌లు, తమ గాడ్‌ఫాదర్ల ఇండ్ల ముందుకు పదే పదే క్యూ కడుతుండ్రు. కొంతమంది ఖతర్నాక్ లీడర్లు అయితే డైరెక్టుగా ఏఐసీసీ లెవెల్లోనే గట్టి లాబీయింగ్ నడిపిస్తున్నరు. సీటు హాతే సే గయా అంటే తట్టుకోలేకపోతుండ్రు భాయ్. సీఎం రేవంత్ భాయ్ 'నయా ఫార్ములా' ఏంది మరి?

ఈ కిరికిరి అంతా చూసి సీఎం రేవంత్ రెడ్డి ఓ ఊరమాస్ ప్లాన్ వదిలిండు. పదవి రాలేదని ఎవరైనా



కడుపుమండుకొని గొడవలు చేస్తారేమో అని గాంధీ భవన్ వర్గాల్లో గట్టి టెన్షన్ ఉంటుంది. అందుకే రేవంత్ భాయ్ ఓ కేక వ్యూహం తీసిండు. రాబోయే రోజుల్లో 'డీలిమిటేషన్' పక్కా అయితది కాబట్టి... ఇప్పుడు నామినేటెడ్ సీటు దక్కని సీనియర్‌లకు "ఫ్యూచర్ల అసెంబ్లీ లేకపోతే లోక్‌సభ టికెట్ ఇస్తాం మామ అని మాట ఇచ్చి కూల్ చేసి ఫిక్స్ అయ్యిండ్రు.

# కిషన్ రెడ్డి ఫైర్: "సింగరేణికి సున్నం పెట్టిందే కాంగ్రెస్, బిఆర్ఎస్!"

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జులై 27:** ఢిల్లీల మీడియా ముందుకు వచ్చి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సార్ గట్టిగా అర్చిండు... సింగరేణి నష్టాల్లో మునిగిపోవడానికి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలే అసలు కారణమని ఫుల్ ఫైర్ అయిండు. కేసీఆర్ సాబ్ సింగరేణికి వ్యతిరేకంగా పోయి, వేరే రాష్ట్రాల్లో బ్లాక్ వేలంలో పాల్గొన కుండా అడ్డుకున్నాడని అన్నడు. ప్రధాని మోడీ వచ్చాకే ఒడిశాలోని



'నైనీ కోల్ బ్లాక్', 'తాడిచర్ల కోల్ బ్లాక్-2'లను సింగరేణికే కేటాయించిన్రని గుర్తు చేసిండు. ఈ రెండు పార్టీలు సింగరేణికి భారీగా బాకీ పడి దాన్ని నష్టాల్లోకి తోసేసినయని చెప్పిండు. చివర్లో సీఎం రేవంత్ రెడ్డికి ఒక ముచ్చట చెప్పిండు.. మణుగూరు పీకేవోసీ బ్లాక్ కోసం సింగరేణికి పోటీగా జెన్‌కో వేలంలోకి రాకుండా రేవంత్ భాయ్ జర చూసుకోవాలె అని సీరియస్ సెట్ చేసిండు.




ధనంజయ పార్థీవదేహం వద్ద నివాళులర్పిస్తున్న దూసరి శ్రీనివాస్ గౌడ్

# అంబర్‌పేట అడ్డా దిగాలు.. అందరివాడు, సీనియర్ లీడర్ ఈఎస్ ధనుంజయ ఇక లేడు!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 27:** అంబర్‌పేటల అందరితో దోస్తానా చేస్తూ, "అందరివాడు" అని పేరు తెచ్చుకున్న బాగ్ అంబర్ పేట భరత్ నగర్ కు చెందిన సీనియర్ బీజేపీ నేత ఈఎస్ ధనుంజయ్ (57) అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి కన్నుమూసిండు. సోమవారం పొద్దున్నే ఆయనకు గుండెపోటు రావడంతో, ఇంట్లోళ్లు హుటాహుటిన హాస్పిటల్‌కి తీసుకెళ్లారు. కానీ, అప్పటికే ఆలస్యమైందని డాక్టర్లు చెప్పారు. ఈ వార్త ఏరియా మొత్తం తెల్వగానే జనాలు నమ్మలేకపోయారు. ఆయనకు భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు. మొదట్లో టీడీపీ, ఆ తర్వాత బీఆర్ఎస్ ల కీలక బాధ్యతలు చూసిన ఆయన, ప్రస్తుతం బీజేపీలో ఉన్నారు. పార్టీలేవైనా మనుషులు ఒక్కటే అన్నట్టు ఉండే ఆయన చివరి చూపు కోసం పొలిటికల్ డిఫరెన్సెస్ పక్కనబెట్టి వందలాది మంది జనాలు తరలివచ్చారు. మొహిన్ చెరువు స్మశానవాటికలో అంత్యక్రియలు పూర్తిచేశారు.

### పరామర్శించిన బీఆర్ఎస్ లీడర్ దూసరి

ధనుంజయ్య పోయిండనే వార్త వినగానే నియోజకవర్గ బీఆర్ఎస్ లీడర్ దూసరి శ్రీనివాస్ గౌడ్ చాలా బాధపడ్డాడు. అక్కడికి వచ్చి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించాడు. ఇంట్లోళ్లను కలిసి ధైర్యం చెప్పి, అంత్యక్రియల ఖర్చుల కోసం తన వంతుగా ఆర్థిక సాయం కూడా అందించాడు.




# హైడ్రా రంగనాథ్‌కు హైకోర్టు బిగ్ షాక్..

### గదే సీటుకెళ్లి లేపాలంటూ సీఎస్‌కు సంచలన ఆర్డర్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జులై 27:** సీనియర్ ఐపీఎస్, హైడ్రా బాస్ ఏవీ రంగనాథ్‌కు తెలంగాణ హైకోర్టు సీరియస్ షాకిచ్చింది. ఆయనను వెంటనే హైడ్రా కమిషనర్ పోస్ట్ నుండి తప్పించాలని సీఎస్ సంజయ్ జాజుకు మైండ్ బ్లాకింగ్ ఆర్డర్స్ జారీ చేసింది. రంగనాథ్ స్థానంలో వేరే ఎవరో ఒక ఐజీ లెవల్ ఆఫీసర్‌కు బాధ్యతలు ఇయ్యాలని స్పష్టం చేసింది.

లోతుకుంటలోని సర్వే నంబర్ 1, 2ల ఉన్న 40 ఎకరాల ల్యాండ్ పంచాయితీ, దానికి సంబంధించిన కోర్టు ధిక్కరణ కేస్‌పై విచారణ చేస్తూ ధర్మాసనం ఈ హాట్ కామెంట్స్ చేసింది. రంగనాథ్ కోర్టులో బేషరతుగా క్షమాపణలు చెబుతూ అఫిడవిట్ వేసినా, కోర్టు మాత్రం అస్సలు తగ్గలేదు.

"ఒక్క ఆఫీసర్‌పైనే 63 కోర్టు ధిక్కరణ కేసులు పడటం ఏంది సీన్... అని సుప్రీంకోర్టు స్టేటస్ కో ఇచ్చినా మళ్లీ అదే జాగలకు వెళ్లడం ఏంది కథ అని ధర్మాసనం గట్టిగా క్వశ్చన్ చేసింది. ఈయనే గనుక ఇంకా ఆ సీట్లో ఉంటే 'రూల్ ఆఫ్ లా'కి అర్థమే ఉండదని, సిస్టమ్ అంతా తప్పుదోవ పడుతుందని కోర్టు ఫైర్ అయ్యింది. అందుకే తక్షణమే ఆయనను ఆ పోస్ట్ నుంచి తీసేయాలని పక్కా ఆదేశాలు జారీ చేసింది.

# దూదిమెట్ల బాలరాజ్ యాదవ్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకుడు మల్లికార్జున్ యాదవ్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, జులై 27:** యాదాద్రి ట్రస్ట్ బోర్డ్ మెంబర్ ఈశ్వరమ్మ యాదవ్ తో కలిసి అంబర్ పేట బీఆర్ఎస్ ఉద్యమ నేత మల్లికార్జున్ యాదవ్ మాజీ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్‌ను పరామర్శించారు. మొన్నటికి మొన్న వ్యాయామం చేస్తుండగా బాలరాజ్ యాదవ్‌కు ప్రమాదం జరగడంతో, మల్లికార్జున్ యాదవ్ స్వయంగా ఆయన ఇంటికి వెళ్లి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. "దేవుని దయతో చిచ్చా జల్దీ కోలుకోవాలి, మళ్లా ఎప్పటిలాగే పబ్లిక్‌లోకి వచ్చి జనం తరఫున ఫైట్ చేయాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకుడు పోచబోయిన సురేష్ యాదవ్‌తో పాటు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం, రాహుల్ ముదిరాజ్, హరీష్, చేతన్ తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల హక్కుల కోసం ఢిల్లీలో గళమెత్తిన టీడబ్ల్యూజేఎఫ్

### -జంతర్ మంతర్ లో తెలంగాణ జర్నలిస్టుల లొల్లి లొల్లి

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జులై 27:** జర్నలిస్టుల తిప్పలు తీర్చాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ "ఛలో పార్లమెంట్" పిలుపు ఇవ్వంగనే, మన తెలంగాణ జర్నలిస్ట్ దోస్తులు ఢిల్లీలో వాలిపోయిండ్రు. జంతర్ మంతర్ దగ్గర టీడబ్ల్యూజేఎఫ్ స్టేట్ ప్రెసిడెంట్ మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాను డీయూజె ప్రెసిడెంట్ మారూఫ్ రాజా స్టార్ట్ చేసి మాట్లాడిండు. జర్నలిస్టులకు రైల్వే తీ పాస్‌లు, పెన్షన్, రక్షణ చట్టం, నేషనల్ మీడియా కమీషన్ ఏర్పాటుతో పాటు ఇళ్ల స్థలాల పంచాయితీపై సుప్రీంకోర్టు తీర్పును మళ్లోకసారి చూడాలని పీఎం నరేంద్ర మోడీ , రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ లకు లెటర్లు ఇచ్చిన్రు. ఈ లొల్లిల డీయూజె వైస్ ప్రెసిడెంట్ లియాఖత్ , మెంబర్ మాన్విక మిశ్రా , టీడబ్ల్యూజేఎఫ్ జనరల్ సెక్రటరీ తన్నీరు శ్రీనివాస్ , వైస్ ప్రెసిడెంట్




బండి విజయ్ కుమార్ , లీడర్లు కుంచం శ్రీనివాస్ , కుడుతాడి బాపురావు , కె. రమాదేవి , జగదీశ్వర్ , పద్మనాభ రావు తో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు, సెక్రటరీలు పాల్గొని గట్టిగా గళమెత్తిండ్రు. సమస్యలు తీరేదాకా ఊరుకునేది లేదని తెగేసి చెప్పిండ్రు!

# యశోద దవాఖానల కేసీఆర్ సాబ్: "ఏం చేస్తారో ఏమో తెలివదు..

## మా పెద్ది సుదర్శన్ రెడ్డిని బతికించాలె!"

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జులై 27:** బీఆర్ఎస్ సీనియర్ లీడర్, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి భాయ్ జర బాగా సీరియస్ అయి సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ అడ్మిట్ అయిండు. ఈ ముచ్చట తెల్వగానే పార్టీ బాస్ కేసీఆర్ సాబ్ సీదా ఆసుపత్రికి పోయిండు. దాదాపు ఓ అరగంట దాకా అక్కడే ఉండి, డాక్టర్లతోటి మాట్లాడి సుదర్శన్ రెడ్డి హెల్త్ కండిషన్ ఎట్లుందో పూసగుచ్చినట్టు అడిగి తెలుసుకున్నాడు."అన్నకి ఇంటర్నేషనల్ లెవెల్ వైద్యం అందిస్తాం... అవసరమైతే ఫారిన్ డాక్టర్ల సలహాలు కూడా తీసుకుంటాం" అని డాక్టర్లు కేసీఆర్ సాబ్కి చెప్పిన్రు. ఆ తర్వాత సుదర్శన్ రెడ్డి ఫ్యామిలీ మెంబర్స్‌ని కలిసిన కేసీఆర్ సాబ్, "ధైర్యంగా ఉండండి .. ఏమీ కాదు!" అని ధైర్యం చెప్పిండు."ఎంత పైసలు ఖర్చయినా పర్వాలేదు, బెస్ట్



ట్రీట్‌మెంట్ ఇచ్చి సుదర్శన్ రెడ్డిని పూర్తి నిమిషాల్లో కోలుకునేలా చూస్తాం అని కేసీఆర్ సారు గట్టి హామీ ఇచ్చిండు.

https://epaper.eyyaltynews.in/

జనరల్ న్యూస్

మంగళవారం, జులై 28, 2026




# ఐదు రోజుల నష్టాలకు బ్రేక్..
# భారీ లాభాలతో ముగిసిన దేశీయ మార్కెట్లు



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:** వరుసగా ఐదు ట్రేడింగ్ సెషన్ల పాటు నష్టాల్లో ముగిసిన దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం భారీగా పుంజుకున్నాయి. ముడిచమురు ధరలు తగ్గడం, అంతర్జాతీయ ఉద్రిక్తతలు సద్దుమణగడంతో ఇన్వెస్టర్లలో కొనుగోళ్ల ఉత్సాహం పెరిగింది. దీంతో సెన్సెక్స్, నిఫ్టీ రెండు శాతానికి పైగా లాభపడ్డాయి. నిఫ్టీ మళ్లీ 24 వేల మార్కుకు చేరువైంది. బీఎస్ఈ సెన్సెక్స్ 776.29 పాయింట్లు ఎగిసి 76,835.78 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఈ నిఫ్టీ 229.40 పాయింట్లు పెరిగి 23,995.95 వద్ద స్థిరపడింది. అమెరికా, ఇరాన్ మధ్య సైనిక చర్యలు తాత్కాలికంగా నిలిచిపోవడంతో ముడిచమురు ధరలు తగ్గాయి. దీంతో దిగుమతులపై ఆధారపడే భారత్ వంటి దేశాలకు ఉపశమనం లభిస్తుందనే అంచనాలు మార్కెట్లకు ఊతమిచ్చాయి. నిఫ్టీ షేర్లలో ఎటర్నల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, ఇన్ఫోసిస్ అత్యధిక లాభాలు నమోదు చేశాయి.

# శాకంబరిగా వర్గల్ శ్రీ విద్యా సరస్వతి




**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:** ఆషాఢ మాసం సందర్భంగా ప్రముఖ పుణ్యక్షేత్రమైన వర్గల్ శ్రీ విద్యా సరస్వతి దేవస్థానంలో అమ్మవారు సోమవారం శాకంబరి దేవి అలంకరణలో భక్తులకు దివ్య దర్శనం ఇచ్చారు. ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారి రూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఆషాఢమాసంలో దేవీ ఆరాధనకు విశేష ప్రాధాన్యం ఉండటంతో పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఆలయ అధికారులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన ఏర్పాట్లు చేశారు. శాకంబరి అలంకరణను దర్శించిన భక్తులు ఆధ్యాత్మిక ఆనందాన్ని వ్యక్తం చేశారు.

# మహాభారతంలోనూ వారి ప్రస్తావన ఉంది

## ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ ఆసక్తికర వ్యాఖ్యలు

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 27:** ఎల్జీబీటీక్యూ సమాజానికి చెందిన వారు కూడా మనుషులేనని, వారికీ జీవించే హక్కు ఉన్నందున వారిని సమాజం నుంచి వేరు చేయకూడదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సోమవారం హైదరాబాద్‌లో ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన భారతీయ సంప్రదాయాలు ప్రాచీన కాలం నుంచే ఇలాంటి వర్గాలను గుర్తించాయని చెప్పుకొచ్చారు. భారతీయ సమాజంలో లెస్బియన్, గే, బైసెక్సువల్, ట్రాన్స్‌జెండర్, క్వీర్/క్వెస్టింగ్ వారు కూడా ఓ భాగమని, వారికి తగిన గౌరవంతో పాటు స్వేచ్ఛాయుత స్థానం లభించాలని మోహన్ భాగవత్ పేర్కొన్నారు. ఈ మధ్య కాలంలో ఎల్జీబీటీక్యూ గురించి విరివిగా మాట్లాడుకుంటున్నారని మోహన్ భాగవత్ అన్నారు. ఇలాంటి ప్రవృత్తులు సమాజంలో ఎప్పటి నుంచో ఉన్నాయని తెలిపారు.



# తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం..

## ప్రతి ఇంటికి 'కుటుంబ రిజిస్టర్' సర్టిఫికెట్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 27:** రాష్ట్ర ప్రజలకు పౌర సేవలను మరింత వేగవంతంగా, సులభంగా అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మరొక కీలక నిర్ణయం తీసుకుంది. ప్రజల కోసం త్వరలోనే 'కుటుంబ రిజిస్టర్' విధానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించింది. ఈ నూతన విధానం ద్వారా ప్రతి కుటుంబానికి సంబంధించిన సమగ్ర వివరాలు అధికారిక రికార్డు రూపంలో భద్రంగా అందుబాటులో ఉంటాయి. పౌరులు వివిధ ప్రభుత్వ పథకాలు, ధ్రువీకరణ పత్రాలు పొందడానికి పదే పదే కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, సులభంగా సేవలు పొందేందుకు ఈ రిజిస్టర్ దోహదపడనుంది. అర్హులైన పౌరులకు మీ సేవ కేంద్రాల ద్వారా అధికారికంగా 'కుటుంబ రిజిస్టర్ సర్టిఫికెట్' జారీ చేయబడుతుంది. ప్రజలు ఈ సర్టిఫికెట్ కోసం నేరుగా మీ సేవ కేంద్రాలను సందర్శించవచ్చు లేదా 'మీ సేవ ఆన్లైన్ పోర్టల్', మొబైల్ యాప్ ద్వారా కూడా సులభంగా దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని కల్పించారు. ప్రభుత్వ సేవల్లో పారదర్శకతను పెంచడంతో పాటు ప్రజలకు సమయం.. శ్రమ ఆదా అయ్యేలా ఈ 'కుటుంబ రిజిస్టర్' వ్యవస్థను త్వరలోనే పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకురానున్నట్లు అధికారులు వెల్లడించారు.

# రేవంత్ రెడ్డి 21 ఏళ్ల వయసు ప్రతిపాదన..

## తెలంగాణ బీజేపీ చీఫ్ తీవ్ర ఆగ్రహం



**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 27:** చట్టసభలకు పోటీ చేసే కనీస వయసును 25 నుంచి 21 ఏళ్లకు తగ్గించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదనను తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు కొట్టిపారేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే సీఎం ఈ కొత్త అంశాన్ని తెరపైకి తెచ్చారని ఆయన ఆరోపించారు. ఆయన సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైన ప్రభుత్వాన్ని జెన్-జీ యువత ప్రశ్నిస్తారనే భయంతోనే రేవంత్ రెడ్డి ఈ ప్రతిపాదనను ముందుకు తీసుకువచ్చారని అన్నారు. చట్టసభల సభ్యులకు తగిన అనుభవం అవసరమని భావించే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వంటి రాజ్యాంగ నిర్మాతలు ఈ వయసును 25 ఏళ్లుగా నిర్ధారించారని ఆయన గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీకి నిజంగా యువతపై చిత్తశుద్ధి ఉంటే, పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను తొలగించి ఒక యువ నేతకు బాధ్యతలు అప్పగించాలని రాంచందర్ రావు సవాల్ విసిరారు.

# కేసులు ఎత్తివేయకుంటే..: కేంద్రానికి కాక్రోచ్ జనతా పార్టీ హెచ్చరిక

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:** నీట్ పేపర్ లీకేజీ, పరీక్షల అక్రమాలపై తాము చేపట్టిన ఆందోళన




విరమణ సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని కాక్రోచ్ జనతా పార్టీ సోమవారం ఆరోపించింది. ఢిల్లీ వెలుపల నిరసనకారులపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, వివిధ రాష్ట్రాల్లో అదుపులోకి తీసుకున్న వారిని విడుదల చేయాలని డిమాండ్ చేసింది. సీజేపీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, అసోం, పశ్చిమ బెంగాల్, బీహార్ వంటి రాష్ట్రాల్లో విద్యార్థులు, నిరసనకారులను లక్ష్యంగా చేసుకుని అరెస్టులు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని పేర్కొన్నారు.

"బీజేపీ లేదా ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో నిరసనకారులపై ఎలాంటి శిక్షార్హమైన చర్యలు తీసుకోబోమని కేంద్రం హామీ ఇచ్చిన నేపథ్యంలోనే మేము మా దేశవ్యాప్త ఆందోళనను విరమించుకున్నాం. అయితే, ప్రస్తుతం వస్తున్న నివేదికలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



# యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై చర్చకు టైమ్ ఫిక్స్.. లోక్‌సభ నేటికి వాయిదా

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:**

దేశవ్యాప్తంగా విద్యా వ్యవస్థను, నిరుద్యోగ యువతను వేధిస్తున్న పరీక్షల పేపర్ లీకేజీల నివారణే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన అత్యంత కీలకమైన 'యాంటీ-పేపర్ లీక్ బిల్లు'పై ఈ రోజు లోక్‌సభలో విస్తృత చర్చ జరగనుంది. ఈ మేరకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సభలో ప్రకటన చేస్తూ, లోక్‌సభను మంగళవారానికి వాయిదా వేశారు. సభా నిర్వహణ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా సభ ముందుకు రానున్న తదుపరి విధివిధానాలను వెల్లడించారు. ఏళ్ల తరబడి కష్టపడే విద్యార్థుల, అభ్యర్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్న పేపర్ లీకేజీ ముఠాలపై కఠిన చర్యలు తీసుకునేలా రూపొందించిన యాంటీ-పేపర్ లీక్ బిల్లుపై నేడు లోక్‌సభలో సమగ్రంగా చర్చించనున్నారు. బిల్లుపై ప్రజాప్రతినిధుల మాట్లాడటం, చర్చ పూర్తయిన వెంటనే సభలో ఓటింగ్ ప్రక్రియను నిర్వహించనున్నారు. సభ్యుల ఓటింగ్ అనంతరం ఈ బిల్లును లోక్‌సభ ఆమోదించనుంది. కాగా, యాంటీ-పేపర్ లీక్ బిల్లు ద్వారా నిర్వహించే రిక్రూట్‌మెంట్, ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లలో జరిగే అక్రమాలు, ప్రశ్నాపత్రాల లీకేజీలు, కాపీయింగ్ రాయడం వంటి అక్రమాలకు పాల్పడే నిందితులకు 5 ఏళ్ల నుంచి 10 వరకు జైలు శిక్ష, రూ.50 లక్షల నుంచి రూ.10 కోట్ల వరకు జరిమానా విధిస్తూ కఠిన చర్యలు తీసుకునే నిబంధనలను పొందుపరిచారు. ఈ బిల్లు చట్టంగా మారితే దేశంలో పేపర్ లీకేజీలకు చెక్ పడుతుందని అంతా భావిస్తున్నారు.


# విజయ్ సర్కార్‌కు షాక్..

## కరూర్ బాధితులకు ఇచ్చిన ఉద్యోగాలు రద్దు చేసిన మద్రాస్ హైకోర్టు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:** తమిళనాడులోని విజయ్ సర్కార్‌కు మద్రాస్ హైకోర్టు షాకిచ్చింది. కరూర్ తొక్కిసలాట మృతుల కుటుంబాలకు టీవీకే విజయ్ సర్కార్ ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాల్ని కోర్టు రద్దు చేసింది. ఈ ఉద్యోగాల నియామకం రాజ్యాంగ విరుద్ధమని కోర్టు అభిప్రాయపడింది. గత ఏడాది సెప్టెంబర్ 27న తమిళనాడులోని కరూర్‌లో టీవీకే పార్టీ ఆధ్వర్యంలో విజయ్ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు భారీగా జనం తరలిరావడంతో తొక్కిసలాట జరిగి 41



మంది మరణించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు న్యాయం చేస్తానని విజయ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు అధికారం చేపట్టిన తర్వాత సీఎం విజయ్ బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ మద్రాస్ హైకోర్టులో పిల్ దాఖలైంది. దీనిపై జస్టిస్ సీవీ కార్తికేయన్, జస్టిస్ ఆర్ శక్తివేల్ ఆధ్వర్యంలోని బెంచ్ సోమవారం విచారణ జరిపింది. ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టింది.



# నిరసన జరుగుతోందని లాఠీచార్జ్ చేయడం సరికాదు.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:** నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై ఢిల్లీలో జరిగిన విద్యార్థుల నిరసనల్లో పోలీసులు బలప్రయోగం చేశారన్న ఆరోపణలపై సుప్రీంకోర్టు సోమవారం కీలక వ్యాఖ్యలు చేసింది. శాంతియుతంగా, చట్టబద్ధంగా జరిగే నిరసనల్లో పాల్గొనడం ప్రతి పౌరుడికీ రాజ్యాంగం కల్పించిన హక్కు అని స్పష్టం చేసింది. కేవలం ఆందోళన జరుగు తోందనే కారణంతో లాఠీచార్జ్‌కు దిగడం సరికాదని పేర్కొంది. పోలీసులు హద్దులు మీరి వ్యవహరించి ఉంటే స్వతంత్రంగా దర్యాప్తు జరగాలని సూచించింది. విద్యార్థులు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన 'సంసద్ చలో' నిరసన సందర్భంగా జరిగిన పోలీసు చర్యలపై దాఖలైన పిటిషన్లను ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ వి. మోహనతో కూడిన ధర్మాసనం విచారించింది. దేశవ్యాప్తంగా నిరసనల సమయంలో పోలీసులు అనుసరించాల్సిన విధానంలో ఏకరూపత అవసరమని అభిప్రాయపడింది. నిరసన జరిగిందనే కారణంతో బలప్రయోగం చేయడం సమర్థనీయం కాదని స్పష్టం చేసింది.




# ఈ20 వివాదం..

## న్యాయపోరాటానికి దిగిన నితిన్ గడ్కరీ.. హైకోర్టు కీలక నిర్ణయం

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:** కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ ఈ20 పాలసీ నుంచి తన కుటుంబం అక్రమంగా ఆర్థిక ప్రయోజనాలు పొందుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో వ్యాప్తి చెందుతున్న ఏఐ డీప్‌ఫేక్ వీడియోలు, తప్పుడు ప్రచారాలపై కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ న్యాయపోరాటానికి దిగారు. దిగ్గజ సోషల్ మీడియా సంస్థలైన మెటా, గూగుల్, (ట్విట్టర్)లతో పాటు పలువురు అజ్ఞాత వ్యక్తులపై పరువు నష్టం దావా వేసేందుకు ఆయనకు బాంబే హైకోర్టు సోమవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 'లెటర్స్ పేటెంట్' క్లాజ్ ×× కింద జస్టిస్ అభయ్ అహుజా ధర్మాసనం గడ్కరీకి ఈ దావా వేసేందుకు అనుమతి మంజూరు చేసింది. తదుపరి విచారణలో కంటెంట్ తొలగింపు అంశాన్ని విచారించే అవకాశముంది.

# విద్యార్థులపై దాడులు.. ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాల్సిందే: ఎంపీ రాహుల్ గాంధీ

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:** దేశవ్యాప్తంగా నిరసనలు చేపడుతున్న విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం, బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు అణచివేత ధోరణిని అవలంబిస్తున్నాయని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ మండిపడ్డారు. విద్యార్థులపై కాల్పులు, లాఠీఛార్జీలు, కేసులు నమోదు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన ఆగ్రహించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. బిహార్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఏకే-47తో కాల్పులు జరిపారని, వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేసి వారిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారనే వార్తలు వస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు.



విద్యార్థులపై ఎలాంటి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని, వారిని విడుదల చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు.

# తెలంగాణ జాగృతికి కొత్త సారథి..

## మాధవికి బాధ్యతలు అప్పగించిన కవిత

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, జూలై 27:**

తెలంగాణ సాంస్కృతిక చైతన్యానికి ప్రతీకగా నిలిచిన తెలంగాణ జాగృతి సంస్థలో కీలక మార్పు చోటుచేసుకుంది. రెండు దశాబ్దాలుగా సంస్థను నడిపించిన కల్వకుంట్ల కవిత ఇకపై ఫౌండర్ ఛైర్‌పర్సన్‌గా కొనసాగనున్నారు. రాష్ట్ర అధ్యక్షురాలి బాధ్యతలను మారిపల్లి మాధవికి అప్పగించారు. సంస్థ ప్రయాణంలో ఇది కొత్త అధ్యాయమని చెబుతున్న నాయకత్వం, తెలంగాణ ఆత్మగౌరవం, సాంస్కృతిక పరిరక్షణ లక్ష్యాలతో ముందుకు సాగుతామనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు. మారిపల్లి మాధవిని నియమిస్తూ కవిత సోమవారం అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. సంస్థ కార్యకలాపాలను మరింత విస్తరించే లక్ష్యంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కొత్త నాయకత్వంలో జాగృతి మరింత బలోపేతం అవుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.




# "మతం మారితే ఎస్సీ హోదా పోవడం ఖాయం"

## - రివ్యూ పటిషన్‌ను కొట్టేసిన సుప్రీంకోర్టు

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:** ఎస్సీ హోదాపై దాఖలైన రివ్యూ పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. హిందూ, సిక్కు, బౌద్ధమతం కాకుండా వేరే మతంలోకి మారిన షెడ్యూల్ కులానికి చెందిన వారు తమ 'ఎస్సీ' హోదా కోల్పోతారని సుప్రీంకోర్టు ఇంతకుముందు తీర్పు చెప్పింది. దీనిని సవాల్ చేస్తూ దాఖలైన రివ్యూ పిటిషన్‌ను జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం తాజాగా తిరస్కరించింది. 2026 మార్చి 24న తాము ఇచ్చిన తీర్పును పరిశీలించామని, అందులో ఎలాంటి తప్పులు కనిపించలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. 2026 మార్చి 24న సుప్రీంకోర్టు చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చింది. హిందూ, సిక్కు, బౌద్ధ మతాలు మినహా, ఇతర మతాల్లోకి మారిన ఎస్సీ వ్యక్తి, పుట్టుకతో సంబంధం లేకుండా మత మార్పిడి జరిగిన క్షణం నుంచే ఎస్సీ హోదా కోల్పోతారని స్పష్టం చేసింది.





# ఉక్రెయిన్‌కు తగిన శాస్తి చేస్తాం..

## ఇరాన్ స్ట్రాంగ్ వార్నింగ్

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:**

కాస్పియన్ సముద్రం లో ప్రయాణిస్తున్న తమ వాణిజ్య నౌకపై ఉక్రెయిన్ బలగాలు జరిపిన దాడిలో ఒక నావికుడు ప్రాణాలు కోల్పోగా, మరో నావికుడు తీవ్రంగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో ఈ దాడిపై ఇరాన్ తీవ్రంగా స్పందించింది. తమ దేశ భద్రతను ప్రయోజనాలను కాపాడుకోవడానికి ఎంతటి కఠిన చర్యలకైనా వెనకాడబోమని స్పష్టంచేసింది. ఈ చర్యకు పాల్పడిన ఉక్రెయిన్‌కు రాబోయే రోజుల్లో తగినశాస్తి జరుగుతుందని, యుద్ధం మరింత ముదరకుండా చూడాలంటే కీవ్ వైఖరిని ఐరోపా దేశాలు వెంటనే అడ్డుకోవాలని డిమాండ్ చేసింది. పశ్చిమాసియాలో ఇప్పటికే యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ ఈ ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. తమకు రష్యా-ఉక్రెయిన్ పోరుతో ఎలాంటి సంబంధం లేదని ఇరాన్ పదేపదే చెబుతున్నప్పటికీ.. రష్యా నుంచి ఇరాన్ శాటిలైట్ సమాచారాన్ని పొందుతోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆరోపించారు.

ట్రెండింగ్, క్రైం

ఇయ్యాల్టి NEWS Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

జనరల్ న్యూస్ ● చూసి ముర్వాలే మంగళవారం, జులై 28, 2026 03


# సొంత ఇంట్లోనే పెళ్లాం సజీవ సమాధి.. మూడేళ్ల తర్వాత బయటపడ్డ మర్డర్ మిస్టరీ!



**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:** బెంగళూరులో పగటిపూటే ఒళ్ళు గగుర్పొడిచే ఘోరం జరిగింది. అపారమైన ఆస్తిపై కన్నేసిన స్వామి శ్రద్ధానంద (మురళీ మనోహర్) అనే కసాయి, తన భార్య షాకిరా ఖలీలీకి మత్తుమందు ఇచ్చి పరుపుతో సహా పెట్టెలో పెట్టి బ్రతికుండగానే పూడ్చిపెట్టేశాడు.

మూడు పాటు ఆ సమాధి పైనే విందులు, వినోదాలతో కులికాడు. కూతురు సభ పట్టువదలకుండా పెట్టిన కేసు ఈ పాప పుణ్యాన్ని బయటపెట్టింది.

పోలీసులు తవ్వి చూస్తే శవమై కనిపించిన షాకిరా, ప్రాణాలు కాపాడుకోవడానికి పరుపును గట్టిగా పట్టుకున్న దృశ్యం చూసి ఊరంతా నివ్వెరపోయింది. కోర్టు ఈ ఘాతుకానికి మొదట ఉరిశిక్ష విధించినా, సుప్రీంకోర్టు 'రెస్ట్ ఆఫ్ ది రేర్'గా పరిగణిస్తూ క్షమాభిక్ష లేని యావజ్జీవ శిక్షగా మార్చబడింది. ఆస్తి పిచ్చితో చేసిన ఈ పాపం సోషల్ మీడియా డాక్యుమెంటరీగా వచ్చి మళ్లీ సంచలనం రేపింది.




## స్టన్నింగ్ లుక్‌లో... పూజా హెగ్డే

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 27:** హీరోయిన్ పూజా హెగ్డే లేటెస్టుగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి. మెరూన్ కలర్ డ్రెస్‌లో ఎంతో స్టైలిష్‌గా ఉందని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

## ఓర చూపులతో చంపేస్తూ మౌనీ రాయ్..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 27:** నాగిని సీరియల్‌తో తెలుగు ప్రేక్షులకు దగ్గరైంది మౌనిరాయ్. స్మాల్ స్క్రీన్ నుంచి వచ్చిన ఈ బ్యూటీ.. ఇప్పుడు వెండితెరపైనా మెరుస్తోంది. పలు చిత్రాలతో పాటు కేజీఎఫ్‌లో ఐటెం సాంగ్‌లో నటించి అందరి దృష్టిని ఆకర్షించింది. సామాజిక మాధ్యమాలలో హాట్ ఫోటోలతో అదరగొడుతోంది.



## పరువాల చందమామ.. అవనీత్ కౌర్ క్యూట్‌గా ..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 27:** టీవీ తెర నుంచీ వెండి తెరకు పరిచయమైన వారిలో అవనీత్ కౌర్ ప్రత్యేకమైనది. డాన్స్ ఇండియా డాన్స్ ద్వారా కెరీర్ ప్రారంభించిన కౌర్... 2014లో మర్దానీ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై అడుగుపెట్టింది. ప్రస్తుతం రకరకాల ప్రాజెక్టులతో బీజీగా ఉన్నా తన అందచందలతో అభిమానులను అలిరిస్తోంది..




## ఘాటు అందాలతో కిక్కిస్తూ... ఆంచల్ ముంజల్ అందాలు.

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 27:** ఆంచల్ ముంజల్ గురించి చాలా కొద్ది మందికి మాత్రమే తెలుసు. ఈ బాలీవుడ్ బ్యూటీ టెలివిజన్ లోనూ, అంతేకాదు అటు పలు చిత్రాల్లో నటించింది ఈ బ్యూటీ.ఈమె చిన్నప్పుడే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది.. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో తన అందమైన ఫోటోలతో హల్ చల్ చేస్తోంది.

## ఏందిరా సామి ఈ వేశాలు..! లైకుల లొల్లి.. ప్రాణాల మీదికి?

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:** సోషల్ మీడియాలో లైకులు, వ్యూస్ కోసం కొందరు చేసే పిచ్చి పనులు రోజురోజుకూ మితిమీరిపోతున్నాయి. తాజాగా ఒకడు బైక్‌ను విపరీతమైన స్పీడుతో జిగ్‌జాగ్ తిప్పుతూ ప్రమాదకరమైన స్టంట్లు చేసిన వీడియో నెట్టింట్లో వైరల్ అవుతోంది.పాపం, వెనుక కూర్చున్న మహిళ భయంతో వణికిపోతూ, కింద పడిపోయేంత పనిచేసినా ఆ గజ్జికోరు డ్రైవింగ్ మాత్రం ఆపలేదు. ఒక్క సెకన్ బ్యాలెన్స్ తప్పినా ఇద్దరి ప్రాణాలు గాల్లో కలిసేవి. ఈ రోడ్డు తుంటరోళ్లపై పోలీసులు గట్టిగా యాక్షన్, వ్యూస్ కోసం ప్రాణాలతో చెలగాటం ఆడటం ఏందీ అని నెటిజన్లు నిప్పులు చెరుగుతున్నారు.





## చిన్నోడు ప్యాంట్లనే మూత్రం పోసిండని.. వేడి కత్తితో ప్రైవేటు పార్టపై వాతలు.. రాక్షస టీచర్ నిర్వాకం!

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:** ఉత్తరప్రదేశ్ వారణాసిలోని ఒక ప్లే స్కూల్లో కళ్ళు బైర్లు కమ్మే అమానుషం జరిగింది. వాష్‌రూమ్‌కు పోతా అంటే కాదనడంతో ప్యాంట్లనే మూత్రం పోసుకున్నాడని, ఒక రాక్షస టీచర్ 5 ఏళ్ల చిన్నారి ప్రైవేట్ వస్తువులపై వేడి కత్తితో వాతలు పెట్టింది. ఇంటికి వచ్చి ఏడుస్తూ బాలుడు చెప్పిన నిజం విని తల్లిదండ్రుల గుండెలు బాదుకున్నారు. స్కూల్ ప్రిన్సిపాల్‌ను అడిగితే బెదిరింపులకు దిగడంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఆ రాక్షస టీచర్‌తో పాటు స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

## వారాహి అమ్మవారిపై సుమంత్ సినిమా.. గెస్ట్‌గా పవన్ కళ్యాణ్..?

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 27:** సుమంత్, ఐశ్వర్య రాజేష్, మీనాక్షి గోస్వామి ముఖ్యపాత్రల్లో తెరకెక్కుతున్న సినిమా మహేంద్రగిరి వారాహి. స్పిరిచువల్ మిస్టరీ థ్రిల్లర్‌గా ఈ సినిమాని సంతోష్ జాగర్లపూడి దర్శ కత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా సెప్టెంబర్ 11న రిలీజ్ కానుంది. తాజాగా ఈ





సినిమా రిలీజ్ డేట్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో డైరెక్టర్ సంతోష్ ఆసక్తికర వ్యాఖ్యలుచేసారు. డైరెక్టర్ సంతోష్ మాట్లాడుతూ.. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ కి మీరంతా ఊహించినట్టే పవన్ కళ్యాణ్ గారిని గెస్ట్‌గా పిలవాలి అనుకుంటున్నాము. అందు కోసం ట్రై చేస్తున్నాము కూడా అని తెలిపారు. పవన్ కళ్యాణ్ గత కొన్నాళ్ళుగా వారాహి అమ్మవారి దీక్ష చేస్తూ, వారాహి నవరాత్రి పూజలు చేస్తున్న సంగతి తెలిసిందే. తన ఎన్నికల ప్రచార వాహనానికి కూడా వారాహి అనే పేరు పెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మహేంద్రగిరి వారాహి సినిమా కూడా ఓ ఊళ్ళో వారాహి అమ్మవారు, ఆ ఊరి చుట్టూ తిరిగే మిస్టరీ సినిమాగా తీస్తుండటంతో పవన్ కళ్యాణ్ ని ఈ సినిమా ప్రమోషన్స్ కి తీసుకొస్తే మరింత ప్రమోషన్ దొరుకుతుందని, పవన్ కళ్యాణ్ ప్రీ రిలీజ్ ఈవెంట్లో వారాహి అమ్మవారి గురించి మాట్లాడతారని మూవీ యూనిట్ భావిస్తున్నారు.




## వెంకీ ఆదర్శ కుటుంబం గ్లింప్స్.. ఎలా ఉందంటే..

**ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, జూలై 27:** విక్టరీ వెంకటేష్, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న ఆదర్శ కుటుంబం-హౌస్ నెం. 47 సినిమా నుంచి కొత్త గ్లింప్స్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో వెంకటేష్ పోషిస్తున్న చిట్టిబాబు పాత్రను ప్రేక్షకులకు పరిచయం చేస్తూ మేకర్స్ ఒక ఫన్ వీడియోను రిలీజ్ చేశారు. ఇందులో చిట్టిబాబు క్యారెక్టరైజేషన్, డైలాగ్ డెలివరీ చూస్తుంటే వెంకీ మార్క్ కామెడీ మళ్లీ స్క్రీన్ మీద చూడబోతున్నామని అర్థమవుతోంది. అప్పుడే కొత్తగా ఇల్లు చూస్తున్న జంటగా వెంకీ శ్రీనిధి కనిపించారు.? కిచెన్ లో ఏసీ.. నువ్వు వంట చేసేటప్పుడు ఏసీ వేసుకుని హ్యాపీగా చేసుకోవచ్చు కదా అని హీరోయిన్ శ్రీనిధి శెట్టి సరదాగా అంటుంది. దానికి వెంకటేష్ చాలా స్టైలిష్ గా ఎస్, ఐ యామ్ ది మ్యాన్ ఆఫ్ ది హౌస్ అని చెప్పడం హైలెట్ అవుతోంది. వాషింగ్ మిషన్ కూడా ఉంది కాబట్టి నీకు పని బాగా తగ్గిపోయినట్లే అని వెంకటేష్ ఫీల్ అవుతుంటాడు. నిజానికి ఇంట్లో వంటల నుంచి బట్టలు ఉతకడం వరకు అన్నీ అతనే చేసుకుంటూ, తనను తాను బాస్ గా ఫీల్ అయ్యే క్యారెక్టర్ లో వెంకీ కనిపించనున్నట్లు తెలుస్తోంది.





## 21 ఏళ్లకే పెళ్లి, 23 ఏళ్లకే తల్లి... మొండి పట్టు ఉంటే...

**ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, జూలై 27:** లక్ష్యం మీద పట్టుదల ఉంటే ఏదీ అసాధ్యం కాదని ఐఏఎస్ ఆఫీసర్ మిన్ను పి.ఎం. జోషి నిరూపించింది. కేరళ పోలీస్ శాఖలో క్లార్క్‌గా చేస్తూ, పిల్లల బాధ్యతలు మోస్తూనే 32 ఏళ్ల వయసులో ఆరో ప్రయత్నంలో సివిల్స్‌లో 150వ ర్యాంకు ఉంది.పాఠశాలలో ఉన్నప్పుడే తండ్రి చనిపోవడంతో కారుణ్య నియామకంలో ఉద్యోగం వచ్చింది. కానీ, ఐఏఎస్ కావాలన్న తండ్రి కలలను మరిచిపోలేదు. పెళ్లయి, తల్లి అయినా సడలని పట్టుదలతో పొద్దున్నే లైబ్రరీ, పగలు ఆఫీసు, రాత్రి చదువుతో నైట్ అవుట్‌లు చేసింది.

ఐదుసార్లు ఫెయిల్ అయినా వెనక్కి తగ్గక ఆరోసారి కొట్టి చూపెట్టింది. ప్రస్తుతం మహారాష్ట్రలో అసిస్టెంట్ కలెక్టర్‌గా చేస్తున్న ఈమె కథ నెట్టింట వైరల్ అవుతూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తోంది.


ON BEHALFOF RRR MEDIA PRIVATE LIMITED. 2-3-603/49A, PATELNAGAR, AMBERPET, HYDERABAD.TELNGANA 500013..
EDITOR:RAMAN RAJU RATHNA.RNI NO:TG/2024/1093, Email:ramannews9@gmail.com Phone:9949152838,7013794396